స్వస్తిత్రి స్సదానాః। అమీవహా వాస్తోష్పతే విశ్వా రూపాణ్యా
విశన్। సఖాస్తుశేవ ఏధినః । శుభగ్ం శుభమ్॥ స్వస్త్యయనం
తార్క్ష్యా మరిష్టనేమిర్మ్మహద్భూతం వాయసం దేవతానామ్। అస్తుర్ర
ష్ణ మింద్రసఖం సమత్సు బృహద్వ్యోనావమి వారు హేమ । అగ్ం
హోముచ మాంగిరసం గయంచ స్స్వస్త్యాత్రేయం । మన సాచ
తార్ష్యమ్ ॥ ప్రయతపాణీశ్శరణంప్రపద్యేస్వస్తి సంబాధ్వేష్వభయం
నో అస్తు శుభగ్ం శుభమ్॥ హరిః ఓంతత్సత్॥

ఇతి కర్మణః

పుణ్యాహవాచనం సమాప్తమ్ ॥ శ్రీః శ్రీః శ్రీః

క్రియాసహిత పుణ్యాహవాచనం

(తాత్పర్యసహితం)

ఓం పుణ్యాహమ్ దీర్ఘ మాయురస్తు॥శిరస్యభిమంత్ర్య॥

తా॥ ఈ రోజు నాకు మంచిరోజు అగుగాక. చిరకాలమైన ఆయుస్సు అగుగాక, ఈ వాక్యముచేత శిరస్సునందు అభిమంత్రణము చేసి అనగా శిరస్సును హస్తముచే స్పృజించి

మూ॥ శివా ఆపస్సంతు కలశే ష్వభిమృశ్య॥

తా॥ ఉదకములు మంగళప్రదములగుగాక ఈ వాక్యముచేత పుణ్యాహ కలశమును స్పృశించి

మూ॥ సౌమనసన్యమస్తు హృదయే ఽభిమృశ్య॥

తా॥ మంచి మనస్సు అగుగాక ఈ వాక్యముచేత హృదయమును స్పృశించి.

మూ॥ అక్షతంచారిష్ఠంచాస్తు।

తా॥ అవినాశమున్ను, శుభమున్ను అగుగాక.

మూ॥ ..... అర్చత ప్రార్చత ప్రియమేధాసో అర్చత । అర్చంతు
పుత్రకా ఉతపురంన ధృష్ణ్వర్చత ॥

తా॥ ఓ బ్రాహ్మణులారా ! మీరు భగవంతుని పూజించండి అతిశయముగ బూజించండి ప్రియమేధుడను ఋషియొక్క గోత్రజులారా! భగవంతునిపూజించండి, కుమార్లు పూజింతురుగాక. మరిన్ని పట్టణమువలె శత్రువులకు నసాధ్యుడయిన భగవంతుని పూజించండి.

మూ॥ అక్షతాః పాంతు ।

తా॥ అక్షతలు మిమ్ము రక్షించుగాక,

మూ॥ *గంధద్వారాందురాధర్షాం నిత్యపుష్టాంకరీషిణీం। ఈశ్వరీగ్ం
సర్వభూతానాం తామిహోపహ్వయేశ్రియం । గంధాఃపాంతు ॥

తా॥ పరిమళముచే గ్రహించదగినదియు, శత్రువులచే భయపెట్ట శక్యముగానట్టియు, ధాన్యము మొదలగువాటిచే యెల్లప్పుడు నిండియున్నట్టియు, గోవులు మొదలగువాటితో గూడినట్టియు, సర్వభూతములను పుట్టించునట్టియు, అందరిచేత సేవించదగినట్టియు ఆ భూమిని యిచ్చటికి పిలుచుచున్నాడు. గంధములు రక్షించుగాక.

మూ॥ —ఆయనే తేపరాయణే దూర్వారోహంతుపుష్పిణీ। హ్రదాశ్చ
పుండరీకాణి సముద్రస్యగృహాఇమే ॥ పుష్పాణిపాంతు॥

తా॥ ఓ భగవంతుడా! నీవువచ్చినప్పుడును. తిరిగి వెళ్ళినప్పుడును మా యొక్క నివాసభూములందు పుష్పములుగల దూర్వలు మొలచుగాక. ఉదకాధారములున్ను, పద్మములున్ను వుండుగాక. ఈ గృహములు సముద్రసంబంధమైనవి. అనగా సముద్ర ప్రాంతభూములవలె యెల్లప్పుడును దహించబడనివి అగుగాక. పుష్పముల రక్షించుగాక.

మూ॥ సుమంగళ్యంచాస్తు। శ్వశ్రేయసమస్తు॥ ప్రజాపతిః
క్రియతాం। శాంతిరస్తు॥ యంకృత్వా సర్వవేదయజ్ఞ క్రియాకరణ
కర్మారంభా శ్శుభాశ్శోభనాః ప్రవర్తం తె తమహమోంకారమాదింకృత్వా
భగద్భిరనుజ్ఞాతః పుణ్యం పుణ్యాహం వాచయిష్యే॥ ** వాచ్యతాం ॥

— ఈ ఋక్కునకు షోడశీక శస్త్రమందు వినియోగము.

* స్నానాంగమృత్తికాభిమంత్రణమునందు వినియోగము.

... ఈ ఋక్కుచేత స్తంభమిత్రుడు స్వగృహమునకు అగ్నిభయము లేకుండుటను కోరెను.

** ఇది సభాజనులయొక్క అనుజ్ఞావాక్యము.

తా॥ మంగళ మగు నొక ఉత్తరకాల శ్రేయస్సు అగుగాక బ్రహ్మ మంగళమునుచేయుగాక శాంతియగుగాక. ఏ ఓంకారమును చేర్చి అనగా ఉచ్చరించి సమస్త వేదములయొక్కయు, యజ్ఞముల యొక్కయు, వ్యాపారములను సాధనమైన కర్మలయొక్క ప్రారంభములు శుభముగాను మంగళముగాను జఱుగుచున్నవో అట్టి ఓం కారమును ముందుగా ఉచ్చరించి ఓసభాజనులారా ! మీ చేత అనుజ్ఞ బొందినవాడవగుచు పవిత్రమైన పుణ్యాహమంత్రములను నేను చదివించుచున్నాను. చదువబడుగాక.

మూ॥ — భద్రంకర్ణేభిశ్రుణుయామదేవాః। భద్రంపశ్యే మాక్షభి ర్యజత్రాః॥ స్థిరైరంగైస్తుష్టువాగ్ంశస్తనూభిః వ్యశేమ దేవహితం యదాయుః ॥

తా॥ దేవునిచే నివ్వబడిన ఆయుస్సును పొందుచున్నాము. గనుక నో దేవతలారా ! శ్రోత్రములచేత మంగళవాక్యములను వినుచున్నాము. సమర్థములయిన అవయవములతోను, శరీరములతోను తూడుకున్నట్టియు, యాగసమర్థులమైనట్టియు మేము మిమ్ము స్తుతించుచున్న వారల మగుచు నేత్రములచేత మంగళకార్యములను చూచుచున్నాము.

మూ॥ * ద్రవిణోదా ద్రవిణసస్తురస్య ద్రవిణోదాస్సనరస్య ప్రయం సత్ ద్రవిణోదావీరవతీమిషణ్ణో ద్రవిణోదా రాస తేదీర్ఘమాయుః ॥

తా॥ భగవంతుడు జంగమరూపమైన ధనమును అనగా గవాస్వాదికమును యిచ్చుగాక. భగవంతుడు స్థిరరూపమైన ధనమును అనగా గృహక్షేత్రాదికమును యిచ్చుగాక. భగవంతుడు వీరులగు పుత్రులతోకూడిన అన్నమున్ను మా కొరకు యిచ్చుగాక. భగవంతుడు దీర్ఘాయుర్దాయమును యిచ్చుగాక.

మూ॥ .... సవితాపశ్చాతా త్సవితాపురస్తా త్సవితోత్తరాత్మాత్స వితాధరాత్తాత్। సవితానస్సువతు సర్వతాతిం సవితానో రాసతాం దీర్ఘమాయుః ॥

తా॥ పడమరదిశయందున్న సవిత్రు దేవతయున్న, తూర్పుదిశ

— ఋగ్వేదములో అగ్నిష్టోమవైశ్వదేవ శస్త్రముయొక్క నివిద్ధానీయంద వినియోగము. తైత్తిరీయబ్రాహ్మణకమ్ములో సావిత్రకాఠకమందు, జలేష్టకోపధానమంద వినియోగము. ఈ ఋక్కు ఋగ్వేదమందు, స్వర అర్థభేదము గలిగియున్నది. యజ్ఞముతో ప్రారంభించునప్పుడు, ఆశ్వీనశస్త్ర ముల్లందు వినియోగము. అభిప్లవికషష్ఠాహస్సుయందు వైశ్వదేవశస్త్రములో వినియోగము.

యందున్న సవిత్రు దేవతయున్ను ఉత్తరదిశయందున్న సవిత్రు దేవతయును, దక్షిణదిశయందున్న, సవిత్రు దేవతయున్ను మాకు సమస్తమయిన కోరికలను ప్రేరణజేయుగాక. అనగా యిచ్చుగాక సవిత్రు దేవతయే మాకు దీర్ఘాయుర్దాయము నిచ్చుగాక.

మూ॥ — నవోనవో భవతి జాయమానో ఽహ్నాంకేతురుషసామేత్యగ్రే। భాగందేవేభ్యో విదధాత్యాయన్ప్రచంద్రమాస్తిరతి దీర్ఘమాయుః।

తా॥ చంద్రుడు ప్రతిదినము (కళలయొక్క వృద్ధిక్షయముల చేత) జన్మించుచున్నవాడగుచు నూతనుడగుచున్నాడు. అట్టి చంద్రునియొక్క దీప్తికి కారణుడైన సూర్యుడు దక్షిణాయనమందును ఉత్తరాయణమందును గతి భేదముచేత నూతనుడగుచున్నాడు. పగటికి చిహ్నమైన సూర్యుడు ప్రాతఃకాలముయొక్క ప్రారంభమందు ఉదయమును పొందుచున్నాడు దేవతలకొఱకు హవిర్భాగములను యిచ్చుచున్నాడు. అట్టి సూర్యుడు యిచ్చటికి వచ్చినవాడగుచు మాకు దీర్ఘాయుస్సును యిచ్చుగాక.

మూ॥ .... ఆప ఉందంతు జీవసే దీర్ఘాయుత్వాయవర్చసే॥

తా॥ జీవనము కొఱకును, దీర్ఘాయుస్సుకొఱకును, బ్రహ్మవర్చస్సు కొఱకును ఉదకములు మమ్ము తడుపుగాక.

మూ॥ .... యస్త్వాహృదాకీరిణా మన్యమానో ఽమర్తం మర్త్యో జోహవీమి జాతవేదోయశో అస్మాసుధేహి ప్రజాభిరగ్నే అమృతత్వ మశ్యామ్॥

తా॥ ఓ భగవంతుడా ! మనుష్యుడనైనను నేను స్తుతిజేసే స్వభావముగల మనస్సుచేత నిన్ను నాశనములేని వానినిగా తలచినవాడనగుచు పిలుచుచున్నాను. గనుక మాయందు సంతానము చేత సంభవించెడి కీర్తిని వుంచుము. అనగా సంతానము గలుగజేయుము. ఓ భగవంతుడా నీ యనుగ్రహము వలన మరణరాహిత్యమును అనగా దేవత్వమును బొందెదను.

మూ॥ * యస్తైత్వగ్ సుకృతే జాతవేద ఉలోకమగ్నే కృణవస్యోనం। అశినగ్సపుత్రిణం వీరవంతం గోమంతగ్ రయింనశతేస్వస్తి

— ఆదిత్య దేవతాకమైన చదువుయందు పురోZనువాక్యంగా ఈ మంత్రమునకు రెండు వేదముల యందొక్కటే వినియోగము.

.... యజ్ఞదీక్షయందు వపనసంస్కారముకొఱకు యజమానునియొక్క శిరస్సును ఉదకముల చేత తడుపుట యీ మంత్రమునకు వినియోగము.

.... పుత్రకామేష్టియందు పురోZనువాక్యముగా ఈమంత్రమునకు రెండు వేదముల యందొక్కటే వినియోగమ్ము.

* పుత్రకామేష్టి యందు యాజ్యగా ఈ మంత్రమునకు వినియోగము.

Scanned with OKEN Scanner

తా॥ జగత్తును తెలిసిన ఓ భగవంతుడా! నీవు మంచికర్మము చేసిన జనులకొరకు సుఖకరమైన స్థానమును కలుగ జేయుచున్నావు. గనుక మంచి కర్మచేసిన ఆజనుడు అశ్వములుగలిగినట్టియు పుత్రులు గలిగినట్టియు, వీరులు గలిగినట్టియు, గోవులుగలిగినట్టియు ధనమున్న లెస్సగా పొందుచున్నాడు.

మూ॥ సంత్వాసించామియజుషా ప్రజామాయుర్ధనంచ । దక్షిణా కలశమాదాయ । ఈశాన్యకలశే కించిత్కించిదుదకం నినయతి ॥

తా॥ ఓ యుదకమా ! నిన్ను యజస్సుచేత అనగా నీమంత్రము చేత పాత్రయందు స్రవింపజేయుచున్నాను. యజమానునికి సంతానమును, ఆయుస్సును, ధనమును కలుగజేయుచున్నాను. ఈ మంత్రముచేత దక్షిణభాగమందుండు కలశను స్వీకరించి ఈశాన్య కలశయందు కొంచెముగా ఉదకము నుంచుచున్నాడు.

మూ॥ దీర్ఘమాయురస్తు। మనస్సమాధీయతాం। సమాహిత మనసస్త్రయిః। ప్రసీదంతుభవంతః। ప్రసన్నాస్స్మ॥

తా॥ దీర్ఘాయుస్సు అగుగాక. మనస్సు స్థిరపరచబడుగాక. (మేము) ప్రసన్నులగుచున్నాము.

మూ॥ శాంతిరస్తు। పుష్టిరస్తు । తుష్టిరస్తు । వృద్ధిరస్తు । అవిఘ్నమస్తు । ఆయుష్యమస్తు। ఆరోగ్యమస్తు । స్వస్తిశివంకర్మాస్తు। కర్మసమృద్ధిరస్తు । పుత్రసమృద్ధిరస్తు । వేదసమృద్ధిరస్తు । శాస్త్రసమృద్ధిరస్తు । ధనధాన్యసమృద్ధిరస్తు। బహిర్దేశే అరిష్టనిరసనమస్తు। కలశానా మీశాన్యదేశే ఉదకంసించేత్ । యత్పాపం తత్ప్రతిహతమస్తు । యచ్ఛ్రేయస్తదస్తు ॥

తా॥ శాంతియగుగాక. పోషణమగుగాక. సంతోషమగుగాక. వృద్ధియగుగాక. విఘ్నములేకపోవుగాక. ఆయుస్సుఅగుగాక రోగనివారణ మగుగాక లెస్సగా మంగళమగు కర్మ యగుగాక. కర్మవృద్ధి యగుగాక. పుత్రవృద్ధియగుగాక. వేదవృద్ధియగుగాక. శాస్త్రవృద్ధియగుగాక, ధనధాన్యములగుపుత్రవృద్ధియగుగాక. వెలుపలిప్రదేశమునందు అశుభ నివృత్తి యగ్గుగాక. కలశలకు ఈశాన్యదిక్కుయందు ఉదకమును స్రవింపజేయవలసినది. పాపము కొట్టబడుగాక. శ్రేయస్సు కలుగుగాక.

* స్కన్నమయిన ఆజ్యమును అధ్వరుడు అభిమంత్రణముజేయుట యీ మంత్రమునకు వినియోగము.

మూ॥ శుక్రాంగారకబుధబృహస్పతి శనైశ్చర రాహుకేతు సోమసహితాదిత్యపురోగాస్సర్వేగ్రహాః ప్రీయంతాం। తిథికరణ ముహూర్త జన్మనక్షత్రదిగ్దేవతా । ప్రీయంతాం। నైర్ ఋతిదేశేసించేత్॥

తా॥ శుక్రుడు, కుజుడు, బుధుడు, గురుడు, శని, రాహువు, కేతువు, చంద్రుడు వీరితోకూడిన సూర్యుడు మొదలగుసర్వగ్రహములు తృప్తినొందుదురుగాక. ప్రతిపత్తు మొదలగు తిథులున్ను బవ-బాలవ మొదలగు కరణములన్ను రెండు గడియలు ప్రమాణముగల మూహూర్తములున్ను, జననకాల నక్షత్రములున్ను దిక్కులకు దేవతలైనయింద్రాదులున్ను తృప్తినొందుదురుగాక నిర్ఋతిదిశయందు ఉదకమును స్రవింపజేయవలసినది.

మూ॥ శామ్యంతు ఘోరాణి శామ్యంతు పాపాని । శామ్యంతు ఈతయః॥ శుభానివర్థంతాం శివాఋతవస్సంతు। శివాఓషధయస్సంతు। శివావనస్పతయస్సంతు। అహోరాత్రే శివేస్యాతాం। ఉత్తరేకర్మణ్యా విఘ్నమస్తు॥ ఉత్తరోత్తరం మహాభివృద్ధిరస్తు । ఉత్తరోత్తరాశ్శుభాః క్రియాసంపద్యంతామ్॥

తా॥ భయంకరమగు కార్యములు శమించుగాక, పాపములు శమించుగాక, అతివృష్టి మొదలగు ఈతిబాధలు శమించుగాక, శుభములు వృద్ధినొందుగాక, వసంతాది ఋతువులు మంగళకరములగు గాక. లతాదులు మంగళకరములగుగాక. వృక్షములు మంగళకరములగుగాక, అహోరాత్రములు మంగళకరములగుగాక, జరుగబోవుకర్మయందు విఘ్నములు లేకపోవుగాక. ముందుముందు మిక్కిలి అభివృద్ధియగుగాక. భవిష్యత్కాలమున శుభములగుకార్యములుకల్గుగాక.

మూ॥ అగ్నిపురోగా విశ్వేదేవాశ్చ ప్రీయంతాం। మహేశ్వరీ పురోగా మాతరః ప్రీయతాం। ఇంద్రపురోగా మరుద్గణా ప్రీయంతాం వసిష్టపురోగాఋషిగణాః ప్రీయంతాం శ్రీవిష్ణుపురోగాస్సర్వేదేవాశ్చ ప్రీయంతాం। ఆదిత్యపురోగా స్సర్వేగ్రహాశ్చప్రీయంతాం॥ ఋషయశ్చందాగ్ స్యాచార్యావేదా యజ్ఞాదక్షిణాశ్చప్రీయంతాం బ్రహ్మచ బ్రాహ్మణాశ్చ ప్రీయంతాం । బ్రహ్మవిష్ణుమహేశ్వరాశ్చప్రీయంతాం॥ శ్రద్ధామేధేప్రీయేతాం ప్రీయంతాం భగవన్నారాయణః। ప్రీయతాం భగవాంత్స్వామీమహాసేనః। ప్రీయతాంభగవాన్పితామహః। ప్రీయతాం భగవాన్ప్రపితామహః॥ ప్రీయతాం ॥

Scanned with OKEN Scanner

తా॥ అగ్ని మొదలగు సర్వదేవతలు తృప్తి నొందురుగాక. మహేశ్వరి మొదలగు మాతృదేవతలు తృప్తినొందుదురుగాక. ఇంద్రుడు మొదలగు మరుత్తులను పేరుగల దేవతలు తృప్తినొందుదురు. గాక, వసిష్ఠుడు మొదలగు ఋషిగణములు తృప్తినొందుదురుగాక. విష్ణువు మొదలగు సర్వదేవతలు తృప్తినొందుదురు గాక. సూర్యుడు మొదలగు సర్వగ్రహములు తృప్తినొందుదురుగాక, ఋషులున్ను, ఛందస్సులున్ను ఆచార్యులున్ను, వేదములున్ను యజ్ఞములున్ను, దక్షిణలున్ను తృప్తినొందుదురుగాక. పరబ్రహ్మమున్ను, బ్రాహ్మణులున్ను తృప్తినొందుదురుగాక. బ్రహ్మ, విష్ణు మహేశ్వరులు తృప్తినొందుదురుగాక. అస్తిక్యబుద్ధియను ధారణశక్తియును తృప్తినొందుగాక. భగవంతుడగు నారాయణుడు తృప్తినొందుగాక. భగవంతుడగు కుమారస్వామి తృప్తినొందుగాక, తండ్రియొక్క తండ్రితృప్తినొందుగాక, తండ్రియొక్క తాత తృప్తినొందుగాక.

మూ॥ సత్యాఏతాఆశిషస్సంతు ॥

తా॥ ఆశీర్వచనములు సత్యములగుగాక.

మూ॥ పుణ్యాహకాలా వాచ్యంతామ్॥

తా॥ పుణ్యాహకర్మను కాలములు చెప్పబడుగాక.

మూ॥ ....ఉద్గా తేవశకునేసామిగాయసి। బ్రహ్మపుత్రఇనసవ నేమ శగ్ంససి। వృషేవవాజీ శిశుమతి రపీత్యా సర్వతోనశ్శకునే భద్రమాపద। విశ్వతోనశ్శకునే పుణ్యమావద॥

తా॥ ఓ పక్షి! ఉద్గాతయను ఋత్విజుడువలె సామమునుగానము చేయుచున్నావు యజ్ఞములయందు బ్రాహ్మణాచంసీ యను ఋత్విజుడువలె పలుకుచున్నావు. ఆడుగుట్టముపొందిన పురుషాశ్వమువలె ఓ పక్షీ! మాకు అంతటను మంగళవాక్యమును లెస్సగా పలుకుము. ఓపక్షీ! మాకుఅంతటను పుణ్యవాక్యమును లెస్సగాపలుకుము.

మూ॥ యాజ్యయాయజతి ప్రత్యక్షైవ యాజ్యా పుణ్యైవ లక్ష్మీఃపుణ్యామేవతం లక్ష్మీంసంభావయతి। పుణ్యాంలక్ష్మీం సంస్కురుతే॥

.... పక్షులయొక్క ఆ శ్రావ్యమగు ధ్వనులనువిని ఈఋక్కును జపము చేయవలసినది. ఈ ఋక్కునకు కపింజలపక్షిరూపుడయిన యింద్రుడు దేవత.

తా॥ యాజ్యయను మంత్రమును (హోత) ఉచ్చరించుచున్నాడు. యాజ్యయనగా పుణ్యమైన-సంపత్కరమైనదానము గనుక అతనిని (యజమానుని) పుణ్యమైన లక్ష్మిని పొందించుచున్నాడు. (యజమానునికి) పుణ్యమైనలక్ష్మిని యిచ్చుచున్నాడు.

మూ॥ యత్పుణ్యాంనక్షత్రం తద్బట్కుర్వీతోప్యుషం। యదావై సూర్యఉదేతి । అధనక్షత్రంనైతి । యావతి తత్ర సూర్యోగచ్ఛేత్ । యత్రజఘన్యం పశ్యేత్ । తావతికుర్వీత యత్కారీస్యాత్। పుణ్యాహ ఏవంకురుతే ॥

తా॥ సూర్యోదయమైనపిమ్మట నక్షత్రముకనుపించదు గనుక ఉషఃకాలమందే (యజమానునికి) యేనక్షత్రము పుణ్యమయినదో ఆ నక్షత్రస్థానమును స్థిరపరచవలసినది. అట్టి స్థానమునకు సూర్యుడు యెప్పుడువచ్చునో, ఏంతకాలములో ఆ నక్షత్రస్థానముయొక్క తూర్పుభాగమున సంచరించునో ఆకాలమందు కర్మను చేయవలసినది, అట్లుచేసినవాడు పుణ్యదినమందు చేసినవాడగుచున్నాడు.

మూ॥ తానివాఏతానియమనక్షత్రాణి । యాన్యేవ దేవనక్షత్రాణి। తేషుకుర్వీతయత్కారీస్యాత్ । పుణ్యాహ ఏవకురుతే ॥

తా॥ ఆనక్షత్రములు (అనురాధ మొదలు భరణివరకు ౧౩ నక్షత్రములు) యమునివంటి నక్షత్రములు - ఏవి దేవనక్షత్రములో (కృత్తిక మొదలు విశాఖవఱకు ౧౪ నక్షత్రములు) ఆ నక్షత్రములయందు యజమానుడు కర్మను చేయవలసినది ఆ కర్మను పుణ్యదినమందు చేసినవాడగుచున్నాడు.

మూ ॥ ఓం పుణ్యాహం భవంతో బ్రువంతు । ఓం పుణ్యాహం।

తా॥ ఓ సభ్యులారా ! మీరు పుణ్యాహ మంత్రములను పలుకుదురుగాక, పుణ్యాహము అగుగాక.

మూ॥ .... స్వస్తయేవాయుముపబ్రవామహైసోమంస్వస్తి భువనస్య యస్పతిః॥ బృహస్పతిం సర్వగణంస్వస్తయే । స్వస్తయ ఆదిత్యాసోభవంతునః॥

తా॥ వాయువును మాయొక్క క్షేమముకొఱకు పిలుచుచున్నాము. సోముడు లోకమునకు పాలకుడుగనుక సోమునిన్ని క్షేమం నిమిత్తము పిలుచుచున్నాము. సర్వదేవగణములతో కూడిన బృహస్పతినిన్ని

.... వైశ్వదేవశస్త్రమందు ఈ ఋక్కునకు వినియోగము.

క్షేమముకొరకు పిలుచుచున్నాము. అదితి పుత్రులగు దేవతలు మాయొక్క క్షేమముకొఱకు అగుదురుగాక.

మూ॥ అదిత్యా ఉదయనీయఃపథ్యాయైస్వస్త్యాస్యా ప్రయంతి పథ్యాం స్వస్తి మభ్యుద్యంతి స్వస్త్యేవేతఃప్రయంతి స్వస్త్యుద్యంతి॥ స్వస్త్యుద్యంతి.

తా॥ ఉదయనీయేష్టి అతిదేవతగాగలది. ఈయుదయనీయేష్టి యందు పథ్యాస్వస్తి యనుపేరుగల దేవతతో ప్రారంభించుచున్నారు. పథ్యాస్వస్తిదేవతను అంతమందు జేయుచున్నారు. ఈ యుదయనీయేష్టివలన స్వస్తిని పొందుచున్నారు.

మూ॥ ... స్వస్తినఇంద్రోవృద్ధశ్రవాస్వస్తినఃపూషావిశ్వవేదాఃస్వస్తినస్తార్క్ష్యో అరిష్టనేమి స్వస్తినోబృహస్పతిర్దధాతు ॥

తా॥ వృద్ధుల చేత యెల్లప్పుడును వినబడుచున్నట్టి ఇంద్రుడు మాకు క్షేమమును కలుగ జేయుగాక. సర్వము దెలిసిన పోషకుడగు దేవుడు మాకు క్షేమమును కలుగజేయుగాక, అప్రతి హతమగునా యుధముగల గరుత్మంతుడు మాకు క్షేమము కలుగజేయుగాక. బృహస్పతి మాకుక్షేమమును కలుగ జేయుగాక.

మూ॥ * అష్టౌదేవావసవస్సోమ్యాసఃచతస్రోదేవీరజరాశ్రవిష్టా తేయజ్ఞంపాంతురజసఃపరస్తాత్ సంవత్సరీకమమృతగ్గ్స్వస్తి ।

తా॥ సుందరమూర్తులుగల ఎనమండ్రు వస్తువులకు పేరుగల దేవతలున్ను, ముదిమి లేనట్టి నలుగురు ధనిష్ఠానక్షత్ర దేవతలున్ను, మనుష్యలోకముకంటే యితరస్థలమందున్నట్టివారు అనగా వసుదేవతలున్ను, ధనిష్టానక్షత్ర దేవతలున్ను మా సంబంధమైన యజ్ఞమును రక్షించెదరుగాక. అందువలన నేను సంవత్సరదేవతా సంబంధమైన స్వర్గలోకమును క్షేమముగా పొందుచున్నాను.

మూ॥ మహ్యం సహకుటుంబాయ శుద్ధి వృద్ధ్యభ్యుదయకర్మణే మహాజనా న్నమస్కుర్వాణా యాశీర్వచన మపేక్షమాణా యాయుష్మతే స్వస్తిభవంతో బ్రువంతు ॥ ఆయుష్మతే స్వస్తి ॥

---

* ఋగ్వేదములోనున్న యీమంత్రమునకు అగ్నిష్టోమవైశ్వదేవశస్త్రమందున్ను, తైత్తిరీయారణ్యకములోనున్న యీమంత్రమునకు అరుణ కేతుకములో జలేష్టకోష్ఠానమందున్న వినియోగము.

ధనిష్టానక్షత్రేష్టియందు పురోZనువాక్యముగా యీ మంత్రమునకు వినియోగము.

తా॥ జాయాపుత్రాదులతోకూడినట్టియు. పవిత్రతకును-వృద్ధికిని నూతనశుభప్రాప్తికిని హేతువైనకర్మగల పెద్దలనునమస్కరించు చున్నట్టియు, ఆశీర్వచనమునుకోరుచున్నట్టియు ప్రశస్తమయిన ఆయుష్యముగల నాకొఱకు ఓసభ్యులారా ! మీరు శుభమును పలుకుడు. ఓ యజమానుడా ! దీర్ఘాయుష్యముగల నీకొఱకు శుభమగుగాక !

మూ॥ ఏవంత్రిఃఁ॥

తా॥ ఇట్లు ముమ్మారు చెప్పవలయును.

మూ॥ ఓగ్ స్వస్తి భవంతో బ్రువంతు॥ ఓగ్ స్వస్తి॥

తా॥ ఓ సభ్యులారా ! మీయాశీర్వచనమును స్వీకరించినాను మరల మీరు శుభములు పలుకుడు, అంగీకరించినాము. నీ కొరకు శుభమగుగాక.

మూ॥ ఏవంత్రిఃఁ॥

తా॥ ఇట్లు ముమ్మారు చెప్పవలయును.

మూ॥ ....ఋధ్యామస్తోమంసనుయామవాచమానోమంత్రం సరథేహోపయాతం। యశోను పక్వం మధు గోష్వంతరా భూతాంశో అశ్వినౌ॥ కామమప్రాఃఁ॥

తా॥ ఓ అశ్వినీ దేవతలారా! మీకు స్తుతిని వృద్ధిపొందించెదము. మీకు హవిస్సును యిచ్చెదము. మీరిద్దరును ఒక్కరథమునధిష్ఠించినవారలగుచు యీకర్మయందు మా సంబంధమైన స్తుతిని గూర్చిరండి హవిస్సులున్ను, గోసంబంధమైన కాచి సిద్ధము జేయబడిన మధురమైన పాలు, నెయ్యి మొదలగువానినపేక్షించిరండి. ఈ ప్రకారముగ భూతాంశుడనుఋషి అశ్వినీ దేవతలయొక్క కోరికను సంపూర్తిజేసెను.

మూ॥ సర్వామృద్ధి మృధ్నుయామితితవై తేజసైవపురుస్తాత్పర్య భవ చ్ఛందోభి ర్మధ్యతోఽక్షరైరుపరిష్టాద్గాయత్ర్యాసర్వతోద్వాదశాహం పరిభూయాత్సర్వామృద్ధిమార్ధ్నో త్సర్వామృద్ధిమృధ్నోతి యఏవంవేద॥

తా॥ (ప్రజాపతి గాయత్రిచేత ద్వాదశాహక్రతువును అంతటను వ్యాపించి సమస్తమయినసమృద్ధి పొందెనని కోరి యెట్లుసిద్ధించునని తపస్సు చేసెను) ఆద్వాదశాహక్రతువుయొక్క పూర్వభాగమందు తేజోరూపముతోనున్ను, మధ్యభాగమందు ఛంధోరూపముతోనున్ను

.... ఆప్తోర్యానుక్రతువుయందు ఆచ్ఛావాకాతిరిక్తమయిన ఉక్థములో ఈఋక్కు వినియోగము.

ఉపరిభాగమందు అక్షరరూపముతోనున్న గాయత్రివ్యాపించెను, గాయత్రిచేత ద్వాదశాహమును అంతటను వ్యాపించి సమస్తమయిన సమృద్ధిని పొందెదను. ఈ ప్రకారము తెలిసికొనువాడు సమస్త సమృద్ధిని పొందును.

మూ॥ ... బుధ్యాస్మ హవైర్వ్యన్న మసోపసద్య । మిత్రందేవంమిత్ర ధేయంనో అస్తు । అనూరాధా హవిషావర్ధయంతః। శతంజీవేమ శరదస్సవీరాః॥

తా॥ మిత్రుడను పేరుగల దేవుని మేము నమస్కారముచేత నున్న, హవిస్సులచేతనున్న సేవించి సమృద్ధిగలవారమగుచున్నాము. మిత్రదేవునిచేత సంపాదించదగిన శ్రేయస్సు మాకగుగాక. అనూరాధా నక్షత్ర దేవతలను హవిస్సుచేత వృద్ధినొందించుచున్నవారల మగుచు వీరులను పుత్రాదులతో కూడినవారమై నూఱుసంవత్సరములు జీవించెదము.

మూ॥ త్రీణిత్రీణివైదేవానా మృద్ధాని। త్రీణిచ్ఛందాగ్ంసిత్రీణి సవనాని । త్రయఇమేలోకాః। బుధ్యామేవ తద్వీర్య ఏషు కేషు ప్రతితిష్ఠతి॥

తా॥ దేవతలకు మూడేసివస్తువులు సమృద్ధికరములైనవి. అవియేవియనగా గాయత్రి, త్రిష్టుప్, జగతి అనుపేరుగల మూడు ఛందస్సులున్న-పాత్రస్సవన, మాధ్యందినసవన, తృతీయసవనములను పేర్లుగల మూడు సవనములున్న- స్వర్గ, మర్త్య, పాతాళములను పేర్లుగల యీమూడులోకములున్న, కనుక మూడు శ్వేతరేఖలు గల శలలీమృగసంబంధమైన తీక్ష్ణాగ్రములగలరోమములచేత వపనము చేయదగి కేశములను విభజించి జనుడు సమృద్ధియందును, పరాక్రమమందును యీ మూడులోకములయందు ప్రతిష్ఠగల వాడగుచున్నాడు.

మూ॥ వామ దక్షిణహస్తాభ్యాం దక్షిణోత్తర కలశౌ యుగపద్గృహీత్వా। బుద్ధింభవంతో బ్రువంతు। బుధ్యతామృద్ధిస్సమృద్ధిః। ముఖసమముద్గృత్య। స్వస్తిపుణ్యాహసమృద్ధిరస్తు। వర్షశత సంపూర్ణమస్తు। గోత్రాభివృద్ధిరస్తు। శాంతిఃపుష్టిశ్చాస్తు। శుభగ్ం శుభమస్తు। పునరపిగోబ్రాహ్మణేభ్య శ్శుభంభవతు ॥ సత్వసంపదస్తు॥

... అనూరాధా నక్షత్రేష్టియందు పురోZనువాక్యముగా యీ మంత్రమునకు వినియోగము.

క్రియాసహిత పుణ్యాహవాచనమ్

తా॥ ఎడమ చేతితోను, కుడిచేతితోను దక్షిణోత్తరభాగముల యందున్న కలశములను ఒక్కమారుగా గ్రహించి ఓ సభ్యులారా! మీరు సమృద్ధికరమైనవాక్యమును పలుకుడు, వృద్ధియు, సమృద్ధియు అభివృద్ధియునొందుగాక కలశములను రెండింటిని ముఖముతో సమానముగా యెత్తి క్షేమముగా పుణ్యాహకర్మకు సమృద్ధి యగుగాక, ఆయుస్సు నూఱుసంవత్సరములచే పూర్ణమైనది యగుగాక మాకు వంశాభివృద్ధి యగుగాక. శాంతిన్ని పోషణమున్ను అగుగాక. మిక్కిలి శుభమగుగాక. మరిన్ని గోవులకొఱకును బ్రాహ్మణుల కొఱకును శుభమగుగాక సమస్త సంపత్తులున్ను అగుగాక.

మూ॥ ... శుచివోహవ్యా మరుతశ్శుచినాగ్ంశుచిగ్ంహినో మ్యధ్వరగ్ంశుచిభ్యః। బుతేనసత్యమృతసాపఆయ న్నుచిజన్మాన శ్శుచయః పావకాః॥

తా॥ ఓ వాయువులారా! పరిశుద్ధులయిన మీకు శుచియైన హవిస్సులను కలుగజేయుచున్నాను శుద్ధములైన వాయువులకొఱకు పరిశుద్ధమగునట్టియు, హింసా రహితమగునట్టియు కర్మను సంపాదించుచున్నాను. యజ్ఞనిర్వాహకులును, పరిశుద్ధజన్మగలవారును, పరిశుద్ధ సంచారము గలవారును యితరులకు పవిత్రము జేయువారును నగు వాయువులును యజ్ఞముచేత సత్యరూపమైనఫలమును పొందించబడిరి.

మూ॥ అగ్ని శ్శుచివ్రత తమశ్శుచిర్విప్రశ్శుచిఃకవిః। శుచిరోచత ఆహుతః

తా॥ మిక్కిలి శుచియైనవ్యాపారముగలవాడును, శుద్ధుడైన మేధావియును, శుద్ధుడైన కవియుననగు అగ్నిశుచియైన వాడగుచు అభిముఖముగా హోమము జేయబడినవాడైన ప్రకాశించుచున్నాడు.

మూ॥ ... ఉదగ్నే శుచయస్తవ శుక్రాభ్రాజంత ఈరతే। తవజ్యోతీగ్ష్యర్చయః॥

తా॥ ఓయగ్నే! పరిశుద్ధములయిన నీయెక్కికిరణములు ప్రకాశించుచున్నవగుచు ఊర్ధ్వముగా వెడలుచున్నవి. పూజ చేసేవారు నీయొక్క తేజస్సులను పొందుచున్నారు.

.... యజుర్బ్రాహ్మణమందున్న యీ మంత్రమునకు అన్నకామునిచే చేయబడు పశ్ని మారుతపశువపాయాగమునకు పురోZనువాక్యముగా వినియోగము ఋగ్వేదమందున్న ఈమంత్రమునకు అగ్నిమారుతశస్త్రమందు వినియోగము.

.... యజుస్సంహితలోనున్న యీమంత్రమునకు పావమానేష్టియందు మూడవహవిస్సునకు యాజ్యగా వినియోగము ఋక్సంహితలోని ఈమంత్రమునకు ప్రాతరనువాకాశ్విన శస్త్రమందు వినియోగము.

Scanned with OKEN Scanner

మూ॥... ఏతోన్వింద్రం స్తవామశుద్ధం శుద్ధేనసామ్నా ॥ శుద్ధైర్యుక్థైర్వా వృధ్వాంసం। శుద్ధ ఆశీర్వాన్మమత్తు॥

తా॥ ఓమునురాలా! మీరు శీఘ్రముగ ఇంద్రుని పొందండి. శుద్ధిహేతువైన సామముచేతనున్ను, శుద్ధి హేతువులయిన శస్త్రముల చేతనున్ను ఋక్సముదాయముచేత శుద్ధుడైన ఇంద్రుని స్తుతించెదము. వృద్ధిబొందుచున్న ఇంద్రుని పరిశుద్ధమైన (నెయ్యి, పాలు మొదలగు వాటితో సంబంధముగల సోమము సంతోష పెట్టుగాక.

మూ॥ * ఇంద్రశుద్ధోన ఆగహి । శ్శుద్ధశ్శుద్ధాభిరూతిభిః ॥ శుద్ధోరయినిధారయ। శుద్ధోమమృద్ధిసోమ్యః॥

తా॥ ఓ యింద్రుడా! నీవు సామములచేతను, ఋక్కులచేతను పరిశుద్ధుడవగుచు మమ్ములనుగూర్చి రమ్ము పరిశుద్ధములైన వాయువులతో గూడ పరిశుద్ధడైన నీవు రమ్ము. పరిశుద్ధుడవైన నీవు మా యందు ధనమునుంచుము. శుద్ధుడవైన నీవు సోమరసమునకు అర్హుడవగుచు సంతోషించుము.

మూ॥ ... ఇంద్రశుద్ధోహినోరయిం శుద్ధోరత్నానిదాశుషే । శుద్ధోవృతాణిజిఘ్నసే । శుద్ధోవాజంసిషాససి॥

తా॥ ఓ యింద్రుడా ! నీవు పరిశుద్ధుడవగుచు మా కొరకు ధనమునుయిమ్ము. శుద్ధుడవగుచు హవిస్సును యిచ్చినవానికొరకు రమణీయ వస్తువులను యిమ్ము శుద్ధడవగుచు వర్షమునకు ప్రతిబంధకులయిన శత్రువులను చంపుము. శుద్ధుడవైన నీవు మా కొరకు అన్నమునుయిచ్చుటకు నిశ్చియించుము.

మూ॥ .... బ్రాహ్మణేష్వమృతగ్ంహితం। యేనదేవాః పవిత్రేణ॥ ఆత్మానంపున తేసదా। తేనసహస్రధారేణ। పావమాన్యఃపునంతుమా ప్రాజాపత్యంపవిత్రం శతోద్యామగ్ం హిరణ్మయం తేనబ్రహ్మ విదోవయం। పూతంబ్రహ్మపునీమహే । ఇద్రస్సునీతీ సహమాపునాతు। సోమస్స్వస్త్యాస్వరుణస్సమీచ్యా। యమోరాజా ।పమృతాభిః పునాతుమా। జాత వేదా మోర్జయంత్యాపునాతు॥

.... ఈ ఋక్కునకు తృతీయసవనములో అభిప్లవికశస్త్రమున వినియోగం.

* ఈ ఋక్కునకు అభిప్లవికశస్త్రమందు వినియోగం.

.... ఈ ఋక్కునకు అభిప్లవికశస్త్రమందు వినియోగం.

.... ఈమంత్రమునకు యజ్ఞదీక్షయందు యజమానునికి పవిత్రతకొరకు జపముగా వినియోగము.

తా॥ బ్రాహ్మణులయందు నాశనరహితమైన ఫలము సంపాదించబడినదగుగాక, దేవతలు యే పవిత్రముచే తమ దేహమును యెల్లప్పుడును పవిత్రతనొందించుకొనిరో వేయిధారలుగల ఆపవిత్రము చేత పవమానఋక్కులనన్ను పవిత్రునిజేయుగాక. ప్రజాపతి సంబంధమగునట్టియు, నూరుసూత్రములుగలిగినట్టియు, పాపమును హరింపజేయనట్టియు పవిత్రమువున్నది. ఆపవిత్రముచేత వేదార్థజ్ఞానముగల మేము పరిశుద్ధమైన గొప్పదైనకర్మను పవిత్రము జేయుచున్నాము. ఇంద్రుడు మంచిని కలుగజేసే దేవతలతోకూడ నన్ను పవిత్రునిజేయుగాక సోముడు క్షేమముకలుగజేసే దేవతతోకూడా నన్ను పవిత్రునిజేయుగాక. వరుణుడు అనుకూలురాలైన దేవతకూడా నన్ను పవిత్రుని జేయుగాక. రాజయిన యముడు మిక్కిలి మరణమునుకలుగజేసే దేవతతోకూడా నన్ను పవిత్రుని జేయుగాక. అగ్ని రసమును కలుగజేసే దేవతతోకూడా నన్ను పవిత్రుని జేయుగాక.

మూ॥ ప్రాచ్యాందిశిదేవాఋత్విజమార్జయంతాం। దక్షిణాయాం దిశిమాసాః పితరోమార్జయంతాం। ప్రతీచ్యాందిశిగృహాఃపశవోమార్జ యంతా ముదీచ్యాందిశ్యాపఓషధయో వనస్పతయో మార్జయంతా మూర్ధ్వాయాందిశి యజ్ఞస్సంవత్సరో యజ్ఞపతిర్మార్జయంతామ్॥

తా॥ ఋత్విక్స్వరూపులైన దేవతలు తూర్పుదిశయందు నన్ను పవిత్రుని జేయుదురుగాక. మాసాభిమానులైన పితృదేవతలు దక్షిణ దిశయందు నన్ను పవిత్రుని జేయుదురుగాక. గృహములయొక్కయు పశువులయొక్కయు అభిమాన దేవతలు పడమరదిశయందునన్ను పవిత్రుని జేయుదురుగాక. ఉదకమయొక్కయు, ఓషదులయొక్కయు, వృక్షములయొక్కయు అభిమానదేవతలు ఉత్తరదిశయందు నన్ను పవిత్రునిజేయుదురుగాక యజ్ఞముయొక్కయు, సంవత్సరముయొక్కయు, యజ్ఞపతియొక్కయు అభిమాన దేవతలు ఊర్ధ్వదిశయందునన్ను పవిత్రుని జేయుదురుగాక.

మూ॥ ఏతేభ్యో బ్రాహ్మణేభ్యోనానాగోత్రేభ్యోనానానామభ్య శ్శ్రీలక్ష్మీనారాయణోమామహేశ్వరాదిత్యాదినవగ్రహస్వరూపేభ్య స్స్వస్తిపుణ్యాహవాచన మంత్రజపదక్షిణాం మనసోత్సాహపరిమిత హిరణ్యం తుభ్యమహంసంప్రద దేనమమ॥

తా॥ అనేక నిధములైన గోత్రములుగలుగునట్టియు, అనేకవిధములైన నామములుగలుగునట్టియు లక్ష్మీ, విష్ణువు, పార్వతి. మహేశ్వరుడు సూర్యుడు మొదలగు నవగ్రహములయొక్క స్వరూపముగ యు బ్రాహ్మణులకొఱకు నాయొక్క మనస్సునందుడు సంతోషమున్న తగినపుణ్యాహవాచన కర్మయందున్న మంత్రములయొక్క జప నిమిత్తము దక్షిణను యిచ్చుచున్నాను. ఈ దక్షిణ నాకు కాదు.

మూ॥ వాస్తోష్పతే ప్రతిజానీ హ్యస్మాంత్స్వావేశోఅనమీవో భవానః। యత్త్వేమహే ప్రతితన్నో జుషస్వ శంన ఏధి ద్విపదే శంచతుష్పదే॥

తా॥ గృహపాలకుడవైన ఓ గార్హపత్యాగ్నీ? మమ్ము మ యొక్క స్థలమునకు వెడలు చున్నవారినిగా తెలిసికొమ్ము మమ్ము సుఖముగా ప్రవేశపెట్టివాడవును రోగనివారణ జేయువాడవును అగుము నిన్ను యే కార్యమును కోరుచున్నామో ఆకార్యమును మాకు సాధించుము మాసంబంధమైన మనుష్యులకొరకు సుఖకరుడవగుము. పశువులకొఱకు సుఖకరుడవగుము.

మూ॥ ... వాస్తోష్ప తేశగ్మయాసగ్ంసదాతే సక్షిమహిరణ్యయా గాతుమత్యా। అవఃక్షేమఉతయోగేవరంనో యూయంపాతస్వస్తిభి స్సదానఃll

తా॥ గృహపాలకుడవైన ఓగార్హపత్యాగ్నీ! సుఖకరమగునట్టియు, రమణీయమగునట్టియు, జ్ఞానవంతమగునట్టియునీ సంబంధమైన సభతో మేము కలుసుకొనుచున్నాము. నీ సంబంధులమగుచున్నాము. మాకు క్షేమము నిమిత్తమున్న, యోగమునిమిత్తమున్న లెస్సగా నీవు రక్షించుము. అనగా క్షేమ లాభములను కలుగజేయుము. ఓ యగ్నులారా! మీరు మమ్ము యెల్లప్పుడును శ్రేయస్సులచేత రక్షించండి.

---

* అగ్నులతోగూడ ప్రయాణము వెడలుచున్న యజమానునిచే జేయబడు వాస్తోష్పతీయ హోమమంగు యజుర్వేదమందున్న ఈ మంత్రమునకు వినియోగము, ఋగ్వేదమందున్న ఈ మంత్రమునకు వినియోగము, ఋగ్వేదమందున్న ఈ మంత్రమునకు గృహనిర్మాణాంతరము వాస్తుహోమమందు వినియోగము.

.. ఈ మంత్రములు వాస్తుహోమమందు వినియోగము.

మూ॥ అమీవహా వాస్తోష్పతే విశ్వారూపాణ్యావిశన్। సఖాసు శేవ ఏధినఃll శుభగ్ంశుభమ్॥

తా॥ గృహపాలకుడవైన ఓయగ్నీ! రోగనివారకుడవ యు, సమస్తమైన రూపములను పొందుచున్నట్టియు, మిత్రుడవగునట్టయు నీవు మాకు సుఖకరుడవగుము.

మూ॥ స్వస్త్యయనంతార్క్ష్యమరిష్టనేమిగ్ మహద్భూతం వాయసం [illegible] అసురఘ్న మింద్రసఖం సమత్సు బృహద్యశో నావమివారు [illegible]

తా॥ శుభములకు స్థానమగునట్టియు, తృక్షునికి పుత్రుడగునట్టియు గొప్పవాడవగునట్టియు, దేవతలతో పక్షిరూపుడవగునట్టియు, యుద్ధమునందు రాక్షసులను జంపినట్టియు, ఇంద్రునికి మిత్రుడగునట్టియు అరిష్టనేమియను పేరుగల ఋషిని సేవించుచున్నాము. గొప్ప యశస్సు క్షీణిని ఓడనువలే అధిష్ఠించుచున్నాము. అనగా పొందుచున్నాము.

మూ॥ అంహోముచ మాంగిరసంగయంచ। స్వస్త్యాత్రేయం మనసాచతార్క్ష్యం। ప్రయతపాణి శ్శరణంప్రపద్యే స్వస్తిసంబాధేష్వ భయంనో అస్తు॥ శుభగ్ంశుభమ్॥

తా॥ పాపమును విడిపింపజేయునట్టియు, అంగిరసునికి పుత్రుడగు గయుడను ఋషినిన్ని, తార్క్ష్యుడనుఋషినిన్ని నియమించిన హస్తములుగలవాడవగుచు అనగా సంజలి జేయువాడవగుచు మనస్సు చేత రక్షకులనుగా సేవించుచున్నాను. మాకు యుద్ధములయందు నిర్భయమగుగాక.

పుణ్యాహవాచనప్రశంస

పుణ్యాహవాచన మనగా పవిత్రమైన రోజును తెలియపరచుట, గర్భాధానము మొదలు పంచదశక ములయందు తటాకాది ప్రతిష్ఠల యందును వ్రతోద్యాపనాదుల యందును ప్రారంభమున స్వస్తిపుణ్యాహవాచనకర్మ చేయబడుచున్నది. ఈ కర్మ విధాయక సూత్రము ఆశ్వలాయన గృహపరిశిష్టయందు కనిపించుచున్నది. ఆ సూత్రమును యీ గ్రంథమందు చేర్పబడినది. దానిని పుణ్యా